


# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** దేశ అభివృద్ధికి, ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్,ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు,పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్‌గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరాచారి, ఉపాధ్యాయులు నయనాదేవి, చంచల్, అనిత, స్టాఫ్ నర్స్ రాధిక సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిపిఐ అగ్రనేత సురవరం
# సంస్మరణ సభ

- హాజరుకానున్న వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నేతలు



**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి జిల్లా స్థాయి సంస్మరణ సభ మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. సంస్మరణ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని వామపక్ష, ప్రజాతంత్ర రాష్ట్ర, జిల్లా నాయకులను, ప్రజాప్రతినిధులను సంస్మరణ సభకు ఆహ్వానించామని తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే సభకు జిల్లాలోని పార్టీ, ప్రజా సంఘాల నీయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయాలని సాబీర్ కోరారు.

నవభూమి
జిల్లా అనుబంధం
09 సెప్టెంబర్,2025 మంగళవారం పేజీలు:7
www.epaper.navabhoomi.in


## వరుస చోరీలకు పాల్పడుతున్న
# దొంగలు అరెస్ట్

- 16 లక్షల రూపాయల సొత్తు రికవరీ
- వివరాలు వెల్లడించిన టౌన్ ఏసిపి రమణమూర్తి






**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 8 :** ఖమ్మం జిల్లాలో వరుస చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలు ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేశారు. 16 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్.వి.రమణమూర్తి సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు కార్ డ్రైవర్ గా పనిచేస్తూ ఖమ్మం ముస్తఫా నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భద్రాచలం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన దేవబోయిన మహేష్ అలియాస్ బాతు ఖమ్మంలోని ఓ బట్టల దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తున్నాడు. వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. అవసరాలకు జల్సాలకు నగదు సరిపోకపోవడంతో చోర్లు చేయడం మొదలుపెట్టారు. ఖమ్మం నగరంలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ఒంటరిగా వెళ్లే మహిళలు టార్గెట్ చేసి వారిని వెంబడించి మెడలోని బంగారు ఆభరణాలను తస్కరించడం మొదలుపెట్టారు. అంతేకాకుండా తాళాలు వేసిన ఇంటిపై రెక్కీ ఉంచి ఎవరూ లేని సమయంలో వాటిని పగలకొట్టి లోనికి ప్రవేశించి విలువైన వస్తువులు బంగారు ఆభరణాలు చోరీ చేయడం ప్రారంభించారు. వాటిని ఇతర ప్రాంతాలలో అమ్మి వచ్చిన నగదుతో జల్సాలు చేశారు. ఇలా ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు ఖమ్మం టూ టౌన్ వన్ టౌన్ పరిధిలోని సహకార్ నగర్, ఎన్ఎస్టి రోడ్డు, బైపాస్ రోడ్డు, మామిళ్లగూడెం, సంభాని నగర్, రోటరీ నగర్ బ్యాంకు కాలనీలలో వరుస చోరీలు చేశారు. బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్, మామిళ్లగూడెం ప్రాంతాల్లో నడిచి వెళ్తున్న మహిళల మెడలోని బంగారు గొలుసును చోరీ చేశారు. స్తంభాని నగర్, రోటరీ నగర్, బ్యాంక్ కాలనీలలోని పలు ఇళ్లల్లో వరుస చోరీలు చేసి విలువైన వస్తువులు, ఆభరణాలు తొలగించారు. వీరిపై ఖమ్మం నగరమే కాకుండా అర్బన్, ఖమ్మం రూరల్, కామేపల్లి, ఏన్కూరు, బోనకల్లు, సత్తుపల్లి, వెంసూరు, కొత్తగూడెం పట్టణంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మొత్తం 26 కేసులు వీరుపై నమోదు అయినట్లు ఏసీపీ రమణమూర్తి తెలిపారు. సోమవారం ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న టూ టౌన్ సిఐ బాలకృష్ణ అటు కాదు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నిందితులను చూసి వాహనాన్ని నిలిపి పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అనుమానం వచ్చి వారి వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా అందులో బంగారు ఆభరణాలు కనిపించడంతో స్టేషన్ తరలించి విచారించగా చోరీల విషయం బయటపడిందని ఏ సి పి తెలిపారు. వీరి నుంచి 127 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి, మూడు ద్విచక్ర వాహనాలు, టీవీ, సౌండ్ సిస్టం తదితర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 16 లక్షలు ఉంటుందని ఏసిపి చెప్పారు. నిందితులు ఇరువురిని కోర్టుకి రిమాండ్ కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఎసిపి సర్వర్, వన్ టౌన్, టూ టౌన్, ఖానాపురం హవేలీ, సిసిఎస్ సిఐలు కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రభు దయాల్ రూటే సపరేట్..!


- రిటైర్మెంట్ ఫంక్షన్‌కు దూరంగా ఉంటే!
- వితంతు బీద మహిళకు ఓ గూడు ఏర్పాటైంది!!











**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి జిల్లా బ్యూరో:** ఇటీవలే కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా పదవీ విరమణ చేసిన డాక్టర్ ప్రభు దయాల్ అన్ని విషయాలలోనూ సామాజిక స్పృహతో తన ప్రత్యేకతను చూపుతున్నారు. తన పదవీ విరమణ 31 ఆగస్టు 2025 ను సైతం ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా జరిగింది. రిటైర్మెంట్ ఫంక్షన్ కు అయ్యే డబ్బును ఆదా చేసి, ఆ డబ్బుతో గూడు లేని ఓ వితంతు బీద మహిళకు చెందిన శిధిలావస్థలో ఉన్న ఇంటి నిర్మాణానికి ఖర్చు చేయడం విశేషం. రిటైర్మెంట్ ఫంక్షన్ లో తనను పొగడ్తలకు దూరంగా ఉండి, దానికి బదులుగా అవసరతతో ఉన్నవారికి తగు తోడ్పాటును అందించాలనే లక్ష్యంతో... తన స్వస్థలమైన ఇల్లందులో ఒక బీద విధవరాలైన మహిళ గృహ నిర్మాణంలో తన వంతు సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన పదవీ విరమణ తర్వాత ఇల్లందుకు వచ్చి సదరు మహిళ గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి, వారికి నూతన వస్త్రాలు బహుకరించారు. పదవ తరగతి చదువుతున్న ఆమె కుమారునికి పూర్తి స్టడీ మెటీరియల్ అందిస్తూ చక్కగా చదువుకుంటూ తల్లి కలలను నెరవేర్చాలని కోరారు. తాను చిన్నప్రాయంలో ఇల్లందులో అనుభవించిన అనుభవాల స్ఫూర్తితోనే ఇతరులకు చేతనైనంత సహాయం చేస్తున్నానంటూ, చక్కగా చదివితే ఆ చదువే మన తలరాతను మార్చుతూ మంచి జీవితాలను ఇస్తుందన్నారు. చదువుకు మించిన సంపద ప్రపంచంలో మరొకటి లేదని వివరించారు. చదువు విషయంలో ఏ అవసరం ఉన్నా తెలియజేయాలన్నారు. ప్రభు దయాల్ వృత్తిలో చేరిన నాటి నుండి విద్యార్థులకే కాక అనేకులకు ఆసరాగా ఉంటూ భరోసా కల్పించడంతో పలువురు ఉన్నత విద్యార్హతలను సాధించి జిల్లా స్థాయి అధికారులుగా నిబద్ధతతో పనిచేయడం విశేషం. తన వేతనంలో కొంత భాగాన్ని సామాజిక సేవకే వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అవసరంలో ఉన్నవారికి తగు సహాయం చేస్తే లభించే ఆనందం వెలకట్టలేనిదంటారు. కుటుంబ సభ్యులు సైతం అందుకు సహకరించడం సంతోషకరమంటారు. తనకు సాధ్యమయ్యే రీతుల్లో ఇదే పోకడను కొనసాగిస్తానంటున్నారు ఈ ఇల్లందు ముద్దుబిడ్డ డాక్టర్ ప్రభు దయాల్.

## యూరియా పంపిణీని పరిశీలించిన జెడిఏ, ఏడిఏలు

### జిల్లాలో యూరియా కొరత లేదని స్పష్టీకరణ

**కామేపల్లి,నవభూమి, సెప్టెంబర్ 8** జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య,ఖమ్మం సహాయ వ్యవసాయ సంచా లకులు కొంగర వెంకటేశ్వరరావు సోమవారంకామేపల్లి మండల పరిధిలోని కామేపల్లి సొసైటీ, కొండాయిగూడెం సొసైటీలను సందర్శించి రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా తాత్కాలికంగా పొన్నెకల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన యూరియా సేల్ కౌంటర్ ను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.యూరియాని దఫ దఫాలుగా వాడుకోవాలని, నానో యూరియా,నానో డి.ఏ.పి లను పిచికారి చేయా లని కోరారు.ఈ మేరకు రైతులకు అవగా హన కల్పించారు.యూరియా కొరత లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్య వసాయ శాఖ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి.ఉష, బి.శ్రీ కన్య, జి.దీపక్ రెడ్డి, బి.జగదీశ్వర్,బి. భాస్కర్, ఏ.రవి కుమార్, కామేపల్లి సొసైటీ సెక్రెటరీ గాదె నాగయ్య, కొండాయిగూడెం సెక్రటరీ దొడ్డ ముత్తయ్య, సొసైటీ సిబ్బంది, రైతులు మాలపోలు గోపి, వల్లభనేని వెంకటప్పయ్య, హట్కర్ సక్రమ్, బోడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఎదుట ఎన్‌సీడీ యాప్స్ రద్దుకై ఏఎన్‌ఎంల ధర్నా

- ఆన్‌లైన్ యాప్స్ పేరుతో అదనపు పని భారంపై ఆగ్రహం
- తక్షణం అదనపు పనులు తగ్గించాలి
- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్





**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ,పట్టణ హెల్త్ సెంటర్స్ లో పని చేస్తున్న ఏ ఎన్ ఎం లపై అదనపు పనులతో వేధిస్తున్నారని, తక్షణం వాటి నుండి విముక్తి కల్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏ ఎన్ ఎం లు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతు ఏ ఎన్ ఎం లు గ్రామాల్లో నిత్యం ప్రజలు ఆరోగ్యం కోసం పని చేస్తూ ఆరోగ్యం రాష్టంగా మెదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్న, రోజు కోక్క యాప్స్ పెట్టి అసలు చేయాల్సిన పనులు పక్కకు వెళ్తున్నాయన్నారు. 32 యాప్స్ రోజు ఆన్ లైన్ చెయ్యాలని అధికారులు వత్తిడి చేస్తున్నారని, ఏ ఎన్ సి టార్గెట్ లు అని ప్రతి నెల గర్భిణీ లు నమోదు చెయ్యాలని టార్గెట్ పెట్టటం టార్గెట్ పూర్తి కాకుంటే జీతం కట్ చేస్తాం అని ఇబ్బందులు పెట్టటం ఏమాత్రం సమంజసం కాదన్నారు.అదనపు పనులు వల్ల ఏ ఎన్ ఎం లు అనారోగ్య సమస్యలతో బి పి, షుగర్, గుండె జబ్బులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన యక్తం చేసారు. తక్షణమే అదనపు పనులు రద్దు చెయ్యాలని ఈ రోజు నుండి ఎన్ సీడీ బంద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ ధర్నా వద్దకు జిల్లా వైద్య అధికారి జయ లక్ష్మి వచ్చి సమస్యలపై అందించిన వినతిపత్రం ను తీసుకోని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఎన్. ఎం ల జిల్లా అధ్యక్షులు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి సారిక, ఉమాదేవి, సీత, శుశిల, ధన లక్ష్మి, శారదా, బాల నాగమ్మ, పుష్ప, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ బృందం

### సంక్షేమ వసతి గృహాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**గుండాల సెప్టెంబర్ 8 నవభూమి:** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రం మామకన్ను గ్రామంలోని ఈయంఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుని, వారితో భోజనం చేయడం జరిగింది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో గాని విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నటువంటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా విద్యాహక్కులను సాధించుకునే విధంగా విద్యార్థులు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు, పేద విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యల వసతి గృహాలుగా మారాయి, ఈ ప్రభుత్వం అయినా సంక్షేమ వసతి గృహాలపై దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ఎనిమిది నెలల నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్, వరుణ్, పవణ్ కళ్యాణ్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి టిఎల్ఎం మేళాలో ఎంపికైన మద్దికొండ స్కూల్



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 8 నవభూమి:** అశ్వారావుపేట మండల బాలికల ఆశ్రమ పాఠశాలలో అశ్వారావుపేట మండల స్థాయిలో టిఎల్ఎం మేళా నిర్వహించారు అన్నీ పాఠశాలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఇందులో భాగంగా ప్రతి స్కూల్ నుండి ఉపాధ్యాయులు వారు తయారు చేసిన టి ఎల్ ఎం లను ప్రదర్శించడం జరిగింది. ఫలితాల అనంతరం జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన మొత్తం 10 టిఎల్ఎం లలో ఎంపీపీఎస్ మద్దికొండ టి ఎల్ ఎం జిల్లాస్థాయికి ఎంపిక కాబడింది. అందుకుగాను స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడి శివకు జ్ఞాపిక ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దివంగత మహానటుడు అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకత్తమ్మ దశదినకర్మలో పాల్గొని అల్లు అర్జున్‌ను పరామర్శించిన గడ్డం రవికుమార్

**ఉప్పల్, నవభూమి-** జూబ్లీహిల్స్ జెఆర్ సి లో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, దివంగత మహానటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ దశదినకర్మలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర యువ కాపు నాడు అధ్యక్షుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు.

# టేకులపల్లిలో లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీ

- వేలాదిగా తరలివచ్చిన లంబాడీలు
- లంబాడీల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించం







**టేకులపల్లి సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం టేకులపల్లి మండల కేంద్రములో సేవ ఘడ్ సేవాలాల్ మహారాజ్ గుడి నుండి ఎంపీడీఓ కార్యాలయం వద్దకు చేరుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీని ఉద్దేశించి బంజారా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య నేలకొన్న గొడవలను రాష్ట్ర ప్రభుత్వం తెరదించాలని, 1976లో చేర్చబడ్డ ఎస్టి ఉప తెగలు (లంబాడి, ఎరుకల, యానది, ఆంద్) తెగల పేర్లను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కోరారు. రాజకీయ లబ్ది కోసమే లంబాడీ గోండు, కోయ తెగల మధ్య చిచ్చు పెడుతున్నారని, వారి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గుగులోతు రాజేష్ నాయక్, న్యాయవాది, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, భూక్యా రవి రాథోడ్, బాణోత్ కిషన్ నాయక్, బానోత్ రామా నాయక్, మాలోత్ సురేందర్ నాయక్, బోడా పుణ్య నాయక్, బుక్య పాపా నాయక్, బాదావత్ సురేష్ నాయక్, బుక్య సైదులు నాయక్, కిషోర్ సింగ్ నాయక్, వాంకుడోత్ హాతిరాం నాయక్, మంగీలాల్ నాయక్, గణేష్ మహారాజ్, కిషన్ నాయక్, బానోత్ పూర్ణచందర్ నాయక్, భానోత్ శ్రీనివాస్ నాయక్, లావుడియా ప్రసాద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి

- పంటలను ధ్వంసం చేసే చర్యలకు మానుకోవాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- బికెఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం
- వేలాదిగా తరలివచ్చిన పోడు రైతులు, వ్యవసాయ కార్మికులు







**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పేదాలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లి అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పేదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన కేసులో నిందితునికి 5 ఏళ్ల జైలుశిక్ష

**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 8 :** కొణిజర్ల మండలం, గుబ్బగుర్తి గ్రామానికి చెందిన నిందితుడు బచ్చు హూస్సెన్ కి కులం పేరుతో దూషించిన కేసులో ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ 9500/- రూపాయిల జరిమాన విధిస్తూ ఖమ్మం ఎస్సి ఎస్టీ కోర్టు జిల్లా న్యాయాధికారి డి. రాంప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారని వైరా ఏసీపీ రహేమాన్ తెలిపారు. పిర్యాది కథనం ప్రకారం బాధితురాలు ఖమ్మం నుంచి గుబ్బగుర్తి గ్రామానికి నిందితుని ఆటోలో వచ్చింది. ఆటో దిగి ఇంటికి వెళ్లి మరల ఆటోలో తన సామాన్లు మరిచిపోయానని, నిందితుడిని అడగగా నిందితుడు కులం పేరుతో దూషించాడని 2019 జనవరి 23న కొణిజర్ల పోలీసులకు పిర్యాదు చేయగా వారు నిందితునిపై కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జిషీట్ ధాఖలు చేయగా అట్టి కేసును విచారించిన న్యాయాధికారి నిందితుడిపై నేరం రుజువు కావడంతో ఈ తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. కృష్ణ మోహన్ వాదించగా విచారణ అధికారి, అప్పటి వైరా ఏసీపీ ప్రసన్న కుమార్, ప్రస్తుత వైరా ఏసీపీ రహేమాన్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ మల్లికార్జున్, హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరావు, హోంగార్డ్ పాషాను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ప్రభాకరాచార్యులు కవిత్వం ఆలోచనాత్మకంగా ఉంటుంది: నందిని సిద్ధారెడ్డి



**అశ్వారావుపేట సెప్టెంబర్ 8 నవభూమి:** ప్రభాకరాచార్యులు వ్రాసిన కవిత్వం ఆలోచింపచేసేదిగా ఉంటుందని తెలంగాణా సాహిత్యఅకాడమి తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి అన్నారు. ఆర్ట్ ఫౌండేషన్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ జానపద అకాడమి తొలి అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో ఆదివారం రాత్రి జరిగిన పుస్తకావిష్కరణ సభలో ప్రభాకరాచార్యులు వ్రాసిన ప్రభాత కెరటాలు కవితా సంపుటిని తెలంగాణా సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సాహిత్యం తెచ్చిన కవికలకాలం గుర్తుండిపోతాడని ప్రభాకరార్యుల రచనలు సమాజహితం కోరేవిగాను ఆలోచింపచేసేవిగాను ఉంటాయని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త రాయలసీమ పూర్వ డి.ఐ.జి ఇక్బాల్, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత బాలసాహితీవేత్త నారంశెట్టి ఉమామహేశ్వరరావు, ధర్మకేతనం అధ్యక్షులు రఘువీరప్రతాప్, నేటినిజం సంపాదకులు బైసదేవదాస్, కన్నడ కవులు జోషి, రమేష్ గోపి పాల్గొన్నారు

# నేడు జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) నూతన కమిటీ ఎన్నిక సమావేశం

**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 08,(నవభూమి న్యూస్):** మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) సమావేశాన్ని ఈనెల 9వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఏఎస్ రావునగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచనరీ భవన్‌లో ఏర్పాటు చేసినట్లు సీనియర్ నాయకులు మెరుగు చంద్రమోహన్ తెలిపారు.యూనియన్లకు అతీతంగా ఏర్పాటు చేస్తున్న ప్రెస్ క్లబ్ లో మేడ్చల్ జిల్లా స్థాయి పాత్రికేయ మిత్రులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

- ఎంపీడీవో కార్యాలయం వరకు కార్మికుల ప్రదర్శన,ధర్నా




**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 8 :** వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను దోపిడీచేస్తూ చాలిచాలని వేతనా లను చెల్లిస్తూ కార్మికుల జీవితాలతో ప్రభు త్వాలు గారడీ చేస్తున్నాయని సీఐటీయూ నాయకులు షేక్ హుస్సేన్, మద్దాల ప్రభా కరరావు విమర్శించారు.మండల కేంద్రం లోని రామిశెట్టి పుల్లయ్య భవన%శీ% నందు గ్రామ పంచాయతీ కార్మికుల మండల మహాసభను సోమవారం నిర్వహించారు. మండల మహాసభ ప్రారంభ సూచకగా మండలఅధ్యక్షులు గంతాలనాగేశ్వరావు సీఐటీయూజెండాను ఆవిష్కరించారు. విద్యుత్ పోరాట%శీ%లో అశువులు బాసిన సత్తెనపల్లి రామకృష్ణ వర్థంతి సందర్భంగా రామకృష్ణచిత్రపటానికి రైతుసంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య పూలమాల వేసి ఘనంగా విప్లవజోహార్లు అర్పించారు. గ్రామ పంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ మండల మహాసభ కలపాల రవీందర్,ఈశ్వరమ్మ,గంతాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భం గా షేక్ హుస్సేన్,మద్దాల ప్రభాకరరావులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికు లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అతితక్కువ వేతనాలనుఅందిస్తున్నా రని ఆవేదన వ్యక్తపరిచారు.ఇచ్చే వేతనాలు సకాలంలో ఇవ్వకుండా 2, 3 నెలలకు ఒకసారి ఇస్తున్నారని విమర్శించారు.గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 5వ తేదీలోగా జీతాలుఇవ్వాలని,ఉద్యోగభద్రత,ఈఎస్ఐ,పీఎఫ్సదుపాయంకల్పించాలనిడిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల మండలనూతనకమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా గంతాల నాగేశ్వరరావు, కలపాల రవీందర్ లను ఎన్నుకున్నారు.అనంతరంరామిశెట్టి పుల్లయ్య భవనం నుండి మండల ప్రజా పరిషత్కార్యాలయం వరకు ప్రదర్శన చేసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మండల అభివృద్ధి అధికారి సురేందర్, ఎంపీఓ గంధంశ్రీలక్ష్మికి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమం లో సగుర్తి సంజీవరావు,ఆంగోతు వెంకటే శ్వర్లు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం శ్రీనివాసరావు,పెద్దమల్ల శ్రీని వాసరావు, బొక్క నాగేశ్వరరావు, గోపాల రావు, మల్లేశ్వరి, ప్రభాకరరావు, సూరిబాబు ,బాజీ, రాంబాబు, రాజేష్, లాలూ,రామకృష్ణ లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, ఆదెప్ప ,దుదిగ%శీ% హరితదితరకార్మికులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేత రోకటి సురేష్ కన్నుమూత

- దిగ్భ్రాంతి చెందిన మండల ప్రజలు, పోటెత్తిన జనం సందోహం
- నివాళులు అర్పించిన ఎమ్మెల్యేలు రాందాస్, కూనంనేని,
- మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, రాములు నాయక్
- అంత్యక్రియలకు హాజరైన అన్ని పార్టీల నాయకులు





**జూలురుపాడు,సెప్టెంబర్ 08 (నవభూమి ప్రతినిధి)-** పాపకొల్లు మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రోకటి సురేష్ ఆదివారం అర్ధరాత్రి ఆకస్మికంగా కన్నుమూశారు. తెల్లవారుతూనే ఈ వార్త దావానలంలా వ్యాపించింది. మండల ప్రజలు, రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు మాళోతు రాందాస్ నాయక్ తన కార్య క్రమాలను వాయిదా వేసుకొని హుటాహుటిన పాప కొల్లు చేరుకొని భౌతిక కాయం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోకటి సురేష్ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్త అని ఆయన లేని లోటు తీర్చలేనిదని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవాన్ని అభివృద్ధిలోకి తేవడమే సురేష్ కు ఘన నివాళి అని అన్నారు.తండ్రి రోకటి వీరయ్య రాజకీయ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న సురేష్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేశారు. పాపకొల్లు ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల అండగా నిలిచి ఉంటుందని హామీ ఇచ్చారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు,వైరా మాజీ ఎమ్మెల్యేలు బానోత్ చంద్రావతి, లావుడియ రాములు నాయక్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకట రెడ్డి, మంగి లాల్, ఓ బి సి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహా రావు, మాజీ ఎం పి టి సి లు దుద్దుకూరు మధు, పొన్నెకంటి సతీష్,వేల్పుల నరసింహారావు,పాపిన్ని జనార్ధన్,రాంబాబు,బి ఆర్ ఎస్ పార్టీ వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు,ఎల్లంకి సత్యనారాయణ,చాపల మడుగు రాంమూర్తి,మాజీ జెడ్ పి టి సి భూక్యా కళావతి,వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సతీమణి మంజుల,సి పి ఐ నాయకులు గుండేపున్ని వెంకటేశ్వర్లు,నాగుల్ మీరా, సి పి ఎం పార్టీ నాయకులు యాస నరేష్,తెలుగు దేశం పార్టీ నాయకులు రోకటి రంగారావు, బి జె పి పార్టీ నాయకులు చిలుకూరు రమేష్,మాదినేని సతీష్, మాస్ లైన్ పార్టీ నాయకులు ధర్మా,గోపాల రావు,న్యూ డెమోక్రసీ నాయకులు వల్లోజి రమేష్, తదితరులు సంతాపాన్ని తెలియజేశారు.

# ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు



**ఎనుకూరు, నవ భూమి, సెప్టెంబర్ 8 :** ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అంటూ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం బురదరాఘవపురం, ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని బురదరాఘవాపురం ఉన్నత పాఠశాల లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అక్షరాస్యత యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో అందరూ అక్షరాస్యతను సాధించాలని ఇల్లాలు చదివినట్లయితే ఇంటిల్లిపాదికి ఉపయోగం ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు, అక్షరాస్యతను ప్రోత్సహిద్దాం నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం, అక్షరమే ఆస్తి అక్షరమే శక్తి అంటూ స్లొగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగిరెడ్డి గారు, ఉపాధ్యాయులు సాగి సుజాత, పొట్ట రామారావు, నాగేశ్వరరావు, విజయశ్రీ, శ్రీనివాసరావు, భావ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమిలో ఫారెస్ట్ అధికారులు పత్తి పీకటం దారుణం





**బూర్గంపాడు సెప్టెంబర్ 8 నవభూమి:** బూర్గంపాడు మండలంలో పీకిన పత్తి పొలాన్ని సందర్శించిన రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు. చెరువు సింగారం తాటి కాసులమ్మ పట్టా భూమిలో ఫారెస్ట్ అధికారులు పత్తి పీకింది అందరికి తెలిసే విధంగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి ఆర్యా వీర్రాజు పొలాన్ని సందర్శించారు. చెరువు సింగారం నుండి తాటి కాసులమ్మ చేనుకి ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లి పంచనామా చేసి ఇది వాస్తమేనని పట్టా ల్యాండ్ పత్తి పీకారని రుజువైంది. సర్ప ముత్తయ్య, సర్ప చిట్టెమ్మ, కుంజ రాంబాబు చెప్పారు. మేము చూస్తుండగానే పీకేసారని ఇది ఫారెస్ట్ అధికారులు చేయటం దారుణం అని ఆర్యా చూసి అన్యాయం అని చెప్పారు.

## హైకోర్టు న్యాయమూర్తిపైన దౌర్జన్యం

### తీవ్రంగా ఖండించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్



**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇటీవల తెలంగాణ హైకోర్టులో జరిగిన సంఘటనను బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం ఆమోదించింది. అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, మూడు రోజుల క్రితం ఒక కేసు విషయంలో, ఒక పార్టీ న్యాయమూర్తి గారి ఛాంబర్‌లోకి దౌర్జన్యంగా ప్రవేశించి, వారిని బెదిరిస్తూ మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇటువంటి పిరికిపందమైన చర్యలు న్యాయ మూర్తుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉంటాయని, న్యాయవ్యవస్థకు ఇది తీరని మచ్చగా మిగులుతుందని అన్నారు. బార్ అసోసియేషన్ డిమాండ్ చేసిన అంశాలు: ఈ సంఘటనకు కారణమైన కక్షిదారులపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలి. న్యాయమూర్తుల గౌరవం, ఆత్మవిశ్వాసం కాపాడేలా వారికి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి.. న్యాయవాదుల భద్రత కోసం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ ను వెంటనే అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జి. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, ఉప కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, కె. చిన్నికృష్ణ,అడపాల పార్వతి పాల్గొన్నారు.

## ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట

# నిరసన వ్యక్తం చేసిన మాల మహానాడు నేతలు

**ఇల్లెందు సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు నియోజకవర్గం క్యాంపు కార్యాలయాన్ని జాతీయ మాల మానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆదేశాల మేరకు సోమవారం ఇల్లందు పట్టణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99 ఈ జీవో తక్షణమే జీవో ఉపసంహరించుకోవాలని క్యాంపు కార్యాలయం ముందు జాతీయ మాల మహానాడు తరపున నిరసన వ్యక్తం చేశారు. జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి తగ్గించాలని అదేవిధంగా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని సహించదులేదని హెచ్చరించారు దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వేముల సాల్మన్, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమలాకర్, కార్యదర్శి అబ్బూరి సునీల్, చెన్నమల రామకృష్ణ, మంద శ్యామ్, నాయకులు మేడిపల్లి బాబురావు, పిజె సుందరం, తోకల సృజన్, దామల నవీన్, సాధన పల్లి క్రాంతి, సంతోష్, నీలం సునీల్ బాబు, గుడిపల్లి శ్రీను, అంబోజు వెంకట్, వేమూరి రాజు, రుంజ కుమార్, గూడ సుజిత్, సామేల్, లక్కా అఖిల్, సుదర్శన్, చిరంజీవి, పిల్లి స్వామి దాస్, బియ్యాన్ని విజయ్ కుమార్, బియ్యాని శోభ తదితరులు పాల్గొన్నారు.











# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 8:** రైతులు పండించిన పత్తి పంటకు జాతీయ రైతుల కమిషన్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన సిఫార్సు పలు చేసి ప్రత్తి క్వింటాలకు 10,075 రూపాయలు మద్దతు ధర కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రమ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం ఏన్కూర్ మండల రైతు సంఘం సమావేశం మేడ భూషయ్య అధ్యక్షుతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగుమతులు సుంకాన్ని తొలగించడం వల్ల భారతదేశ అంతట 60 లక్షల పత్తి రైతు కుటుంబాల జీవన ఉపాధి మరింత దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు రైతులపై కక్ష సాధింపు చర్యలను కొనసాగిస్తూ రైతులను ఆందోళన గురిచేస్తుందని ఆరోపించారుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతను బిజెపి ప్రభుత్వమే కారణమని వారి పేర్కొన్నారు.అకాల వర్షాలకు తుఫానులకు నష్టమైన పంటలకు నష్టపరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. రైతుల వరి ధాన్యాన్ని కి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న బోనస్ ఇంతవరకు ఇవ్వపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. పండిన పెసలు ప్రభుత్వం మార్కెఫేడ్ ద్వారా కొనుగోలు చేయడానికి



నిర్లక్ష్యం చేయటం సరైన కాదని వెంటనే మార్క్ ఫేడ్ ద్వారా పెసర పంటను కొనుగోలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంటల భీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తమ పంటలు కోల్పోయి ఆర్థికంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు విజ్ఞప్తి చేశారు.రైతులు ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మధినేని వెంకటేశ్వరావు , రాయల నరసింహా రావు, శాజి రావు, రమేశ్,రామకృష్ణ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్ 8 :** మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించిన అధికారులు మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించిన ముఖ్యమంత్రి 100 రోజుల్లో మేడారం అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన సీఎం మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన సీఎం పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించిన ముఖ్యమంత్రి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు ఉండాలన్న సీఎం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ఏరియాలవారీగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానన్న సీఎం ఇందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేసిన సీఎం అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్ ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించిన సీఎం ఈ సమీక్షా సమావేశం

## పేద విద్యార్థికి ఉపాధ్యాయుల చేయూత



**అన్నపురెడ్డిపల్లి సెప్టెంబర్ 8 నవభూమి:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లు కొండ స్నేహ అదే పాఠశాలలో జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు జవహర్ బాబు కుమార్తె అయిన అభినయ కు సైకిల్ ను బహుకరించారు. వివరాల్లోకి వెళ్తే స్థానిక తొట్టి పంపు గ్రామంలో నివాసం ఉంటున్న విద్యార్థిని ప్రతిరోజు కాలి నడకన పాఠశాలకు మూడు కిలోమీటర్లు రావడం ఇబ్బందిగా మారి విద్యార్థిని తల్లిదండ్రులు ఒకానొక్క దశలో పాఠశాల మార్పించాలని భావించారు. ఇది తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు చొరవు తీసుకొని మాట్లాడగా తల్లిదండ్రులు పాపను ప్రతిరోజు పాఠశాల పంపిస్తామని అన్నారు. అభినయ /జవహర్ బాబు పాపకు సుమారు రూ.6000 విలువ చేసే సైకిల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుకరించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 8:** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇటీవల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఒకే పాఠశాల నుండి నలుగురు ఉపాధ్యాయులు ఉత్తమ అవార్డులు అందుకోవటం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు అన్నారు .మండల స్థాయిలో అత్యధిక మార్పులు సాధించడంతో ఈ అవార్డులు వచ్చాయని ఆయన తెలిపారు. అదేవిధంగా ఫిజిక్స్ సబ్జెక్టులో సిహెచ్ చంద్రిక,మ్యాథ్స్ లో సుభాషిని, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులో పీ నిర్మలలు డీఈవో చేతుల మీదుగా అవార్డులను పొందారున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం లక్ష్మ మాట్లాడుతూ నిరంతరం పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రిక, సుభాషిని, చైతన్య భారతి, నరసింహారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసయ్య పాల్గొన్నారు.

## 12న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా, 100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి సెప్టెంబరు 8:** ఉస్మానియా యూనివర్సిటీ లోనిలి లిఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మెడ్ ప్లస్లి లిఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది.

ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్నలి ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారు. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారులి లిడీ ఫారసీలి, లిబీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశం లికల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ఒక ప్రకటనలో తెలియజేసింది

# ఏటీసీ ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

■ కలెక్టర్ జితేష్ వి పాటిల్





**మణుగూరు సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం కల్పించే అవకాశాలను యువత అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును బలోపాతం చేసుకోవాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీసీ భవన సముదాయాన్ని పరిశీలించారు. ఐటిఐ లను ఆధునీకరించే క్రమంలో ఏటీసీలను ఏర్పాటు చేశామని, వీటిలో శిక్షణ పొందిన విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఏటీసీ శిక్షణ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి వివిధ పరిశ్రమంలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు శిక్షణ కాలంలో కష్టపడి చదివి సంపూర్ణ నైపుణ్యాన్ని పొందాలని, వారికి కావలసిన పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఐటిఐ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్.విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు పరికరాలు కల్పించాలని దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలు అందజేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మణుగూరు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ 11వ ఎన్ సి సి ఖమ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్సిసి క్యాంపును సందర్శించారు. సోమవారం ప్రారంభమైన ఈ ఎన్ సి సి క్యాంపు 17వ తారీఖు వరకు పది రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.700 మందితో ఈ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కమాండెంట్ కల్నల్ సంజయ్ కుమార్ భద్ర,క్యాంప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవులను కలిసి క్యాంపు వివరాలు, శిక్షణ, శిక్షణానంతరం ఉద్యోగ అవకాశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్యాంపు సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్యాంపు ప్రదేశంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం, దేశ సేవ వంటి విలువలు పెరుగుతాయన్నారు. జిల్లాలో రథం గుట్ట వంటి సహజ సౌందర్య ప్రదేశాలను ఎన్సిసి అడ్వెంచర్ క్యాంపులకు వినియోగించుకోవచ్చని, దీని ద్వారా జిల్లా పర్యాటక రంగంలో మరింత ప్రాధాన్యతను పొందుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ వెంకటేశ్వరరావు ఐటిఐ సూపర్డెంట్ జ్యోతిరాణి, ఏటీవోలు జీ.వీ కృష్ణారావు, వేణుగోపాల్, ఏటీసీ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయ లబ్ధి కోసమే తెగల మధ్య చిచ్చు

■ రాష్ట్ర జాక్ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

■ టేకులపల్లిలో లంబాడీ ఆత్మగౌరవ ర్యాలీ






**టేకులపల్లి సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల కేంద్రంలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ ర్యాలీ సేవ ఘడ్ సేవాలాల్ మహారాజ్ గుడి నుండి ఎంపీడీఓ కార్యాలయం వద్ద చేరుకొని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర జాక్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రెండు గిరిజన తెగల మధ్య నేలకొన్న గొడవలను రాష్ట్ర ప్రభుత్వం తెరదించాలని,1976లో చేర్చబడ్డ ఎస్టి ఉప తెగలు (లంబాడి, ఎరుకల, యానది, ఆంద్) తెగల పేర్లను సుప్రీంకోర్టుకు సమర్పించాలని కోరారు. రాజకీయ లబ్ది కోసమే లంబాడీ, గోండు, కోయ తెగల మధ్య చిచ్చు పెడుతున్నరని, వారి ప్రయత్నాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య లాలు నాయక్, మూడ్ హుస్సేన్ నాయక్, ధరావత్ ప్రేమ్చంద్ నాయక్, డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గుగులోతు రాజేష్ నాయక్, భూక్యా రవి రాథోడ్, కిషన్ నాయక్, బానోత్ రామా నాయక్, మాలోత్ సురేందర్ నాయక్, బోడా పుణ్య నాయక్, బుక్య పాపా నాయక్, బాదావత్ సురేష్ నాయక్, బుక్య సైదులు నాయక్, రమేష్ నాయక్, కిషోర్ సింగ్ నాయక్, వాంకుడోత్ హాతీరాం నాయక్, మంగీలాల్ నాయక్, గణేష్ మహారాజ్, కిషన్ నాయక్, మూడ్ అనిల్ నాయక్ పాల్గొన్నారు

# గార్లలో కనకయ్య జన్మదిన వేడుకలు- రక్తదాన శిబిరం

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 8:** ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గార్లలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన శిబిరంలో తొలుత బర్త్ డే కేక్ ను గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ కత్తిరించి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, మన్నేపల్లి సైదయ్య,కట్టా శ్రీనివాస్, బానోతు హాతిరాం నాయక్, బానోతు అశోక్, షేక్ యాకుబ్ పాష,మోయిన్, గార్ల పట్టణ కమిటీ అధ్యక్షుడు నర్సయ్య, మాన్ సింగ్, మల్లి బాబు, గార్ల



ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు ఎండి రహీం, ఎండీ షబ్బీర్, వైద్యులు, మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఖరారుకు, నేతలతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష సమావేశం




**కొత్తగూడెం సెప్టెంబర్ 8 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వారు జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రెండవ సాధారణ ఎన్నికలు (ఎంపీటీసీ / జెడ్పిటిసి -2025) నిర్వహణలో భాగంగా, మండల ప్రజా పరిషత జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితాలపై అభ్యంతరాల స్వీకరణ,పరిష్కారాల కోసం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో ఐడిఓసిలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం తయారుచేసిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా,పోలింగ్ స్టేషన్లో జాబితాను రాజకీయ పార్టీ నాయకులకు అందజేశారు.జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,048 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,045, మహిళలు 3,43,979 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు.4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు చేసుకోవడం కోసం ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలని, నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కొత్త పేర్లు చేర్పులు ఉండబోవు అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి ఓట్లు బదిలీ చేయడం సాధ్యం కాదని తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన పోలింగ్ కేంద్రాలు యధాతరంగా కొనసాగుతాయని, వాటిలో ఎటువంటి మార్పులు ఉండబోవని ఆయన అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి,డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ బాల ప్రసాద్,భారతీయ రాష్ట్ర సమితి అనుదీప్, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ, నోముల రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుపై నిర్లక్ష్యం ఎందుకు?

### మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన సిసి కెమెరాల విషయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే సిసి కెమెరాల కోసం ఇరవై అయిదు లక్షల రూపాయలు మున్సిపల్ నిధులు కేటాయించారని ఆయన చెప్పారు. ఇప్పటికే బొల్లారం పోలీసు స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని కానీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల వాటికి ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పోయిందని అన్నారు. కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ నిరుపయోగంగా ఉన్నాయని కేవలం మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే నిధులు విడుదల ఆలస్యం అవుతోందని ఆయన మున్సిపల్ అధికారుల తీరుపై మహేందర్ రెడ్డి మండిపడ్డారు. కమీషనర్లు మారుతున్నారు తప్ప వారి పనితీరు మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నా, పోలీసులు త్వరితగతిన కేసులు పరిష్కారం చేయాలన్నా సిసి కెమెరాల ఏర్పాటు తప్పనిసరని ఆయన అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి వదిలి తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# స్థానిక ఎన్నికల ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో ఎంపీడీవో సమావేశం

**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 8 :** త్వరలో జరగనున్న ఎంపిటిసి,జడ్పిటిసి, గ్రామపంచాయతీఎన్నికలకు సంబంధించి సోమవారం మండలంలోని అఖిలపక్ష రాజకీయ నాయకులతో ఎంపీడీవో బి సురేందర్ ప్రత్యేకసమావేశం నిర్వహించా రు.31 గ్రామపంచాయతీలకు,14 ఎంపీ టీసీలు,జడ్పిటిసికి సంబంధించి ఎన్నికల ఓటర్ల జాబితాను అన్నిగ్రామ పంచాయతీ కార్యాలయాలు ఎంపీడీవో కార్యాలయం లో ప్రదర్శించినట్లు తెలిపారు.ఈ జాబితా లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా,డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితావివరాలు ప్రదర్శించినట్లు తెలిపారు.ఈజాబితాలపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించినట్లు తెలిపారు.ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంత రాలను తెలియజేయాలన్నారు.తుది ఓటర్ల జాబితాను ఈ నెల 10వ తారీకున ప్రదర్శించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంధం శ్రీలక్ష్మి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి,అఖిలపక్షనాయకులు శీలం శ్రీని వాస రెడ్డి,యన్నం శ్రీనివాసరెడ్డి,దివ్వెల వీరయ్య,చావా రామకృష్ణ,యరమల పూర్ణచంద్ర రెడ్డి,కొమ్మినేని కృష్ణారావు,



దేవరకొండ మోహనరావు, శ్రీపాలశెట్టి తిరుపతిరావు,అనుమోలు వెంకట కృష్ణా రావు, వేజెండ్ల సాయికుమార్, కోటపాటి పాండురంగారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజీవగాంధీ తదితర రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు

# ఆ విలేకరులను పత్రికల నుండి తొలగించాలి

- ప్రభాత వార్త విలేఖరి గుజ్జ రామకృష్ణ, ఆదాబ్ హైదరాబాద్ విలేకరి.గోవింద వెంకట్‌లపై అధికారులు, వారి ఎడిటర్స్ చర్య తీసుకోని పత్రికల నుండి తొలగించాలి
- బి గ్రీవెన్స్‌లో ఎంపీడీవోకి అఖిలపక్ష నాయకులు వినతిపత్రం అందజేశారు

**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 08-** తిరుమలాయపాలెం మండలంలో అఖిలపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద మాస్ లైన్, బీఎస్పీ ,టిఆర్ఎస్ ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో ప్రభాత వార్త విలేకరి అంటూ మండలంలో చలామని అవుతూ బచ్చోడు తండాకు చెందిన గ్రామపంచాయతీ సెక్రటరీ గంజి విద్యాసాగర్ పై మానసిక వేధింపులు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఇవ్వకపోతే పై అధికారులకు కంప్లైంట్ చేసి నీ ఉద్యోగాన్ని తొలగిస్తానని గ్రామస్తులను కొంతమందిని విలేకరి గుజ్జా. రామకృష్ణ అతనికి అనుకూలంగా పట్టుకొని అనేక ఆరోపణలు చేస్తూ సంబంధం లేని విషయాలు ఆయనపై నిందారోపణలు చేస్తూ ఆ గ్రామస్తులచే తప్పుడు పోలీస్ కేసులు కార్యదర్శి విద్యాసాగర్ పై పెట్టిస్తూ తన విధులకు ఆటంకం కలిపిస్తూ నిన్ను సస్పెండ్ చేపిస్తాను అని మానసికంగా, శారీరకంగా కుంగదీస్తున్నాడు. అట్లాగే మండలంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తూ అనేక వేధింపులకు గురి చేస్తున్న ప్రభాత వార్త పత్రిక విలేకరి .గుజ్జ రామకృష్ణ., ఆదాబ్ హైదరాబాద్ పత్రిక విలేకరి, గోవింద



వెంకట్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు ఎంపీడీవో షేక్.సిలార్ సాహెబ్‌కి అఖిలపక్షాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేయడం జరిగింది.

అట్లాగే బచ్చోడు తండా కార్యదర్శి ఇచ్చిన పిటిషన్ ప్రకారం వీరిపై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని వీరి ఆగడాలను అరికట్టాలని మండలంలో మహిళను , ఉద్యోగులను వేధింపులు గురిచేస్తున్న వీరిద్దరిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరుతూ మండల పోలీస్ ఎస్సైకి అఖిలపక్ష పార్టీల తరపున అట్టి వారిపై పిటిషన్ సమర్పించి విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ , సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాస్ లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, రేపాకుల శివలింగం, మండల కార్యదర్శి సోమనబోయిన వెంకటేశ్వర్లు , సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను , తుళ్లూరు నాగేశ్వరరావు , కొమ్ము నాగేశ్వరరావు, బిఎస్పి పాలేరు డివిజన్ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్, కొమ్ము పూలే.బిఆర్ఎస్ నాయకులు పోలుపొంగు వెంకటేశ్వర్లు, పోలుపొంగు రామచంద్రు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు కొత్త బాలాజీ ,బానోతు నాగేశ్వరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని ఆర్డీవోకి వినతి పత్రం



**ఎర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 8 :** మండల పరిధిలోని కంద్రిక గ్రామకంఠం భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు .ఆర్డీవో కార్యాలయం అట్టి వినతి పత్రాన్ని ఎర్రుపాలెం తాసిల్దార్ కు ఇవ్వాలని గ్రామస్తులకు సూచించడంతో ఖమ్మంలో వినతిపత్రం అందించిన గ్రామస్తులు ఎర్రుపాలెం వచ్చి తాసిల్దార్ కు గ్రామ కంఠభూమి గ్రామానికి చెందే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 294 లో 2.06 గుంటలభూమి గ్రామకంఠభూమి



పిడబ్ల్యు డి క్వారీగా ఉందన్నారు.అట్టి భూమిలో మెగాకంపెనీ మట్టి తోలేందుకు జెసిపి లారీలతో రాగాఅడ్డుకున్నామనితెలిపారు గ్రామానికిఉపయోగంగా ఉండి,పశుగ్రాసా నికి ఉపయోగ పడుతున్న భూమిని ప్రభుత్వపరంగా సర్వే చేయించి సదరు భూమికి హద్దులు ఏర్పాటు చేసి గ్రామ కంఠభూమి విస్తీర్ణం స్థిరపరచాలని ఆర్డిఓ ని,తాసిల్దార్ ను వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.వినతిపత్రం అందించినవారిలో రామరాజు,బి రాము,ఉన్నం హనుమంత రావు,నీలవర్ధన రాజు,వెంకటేశ్వర్లు,కృష్ణం రాజు,రామకృష్ణ,ఆర్ శ్రీనివాసరాజు,సుబ్బ రాజు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.